# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 27 సెప్టెంబరు, 2026 | పేజీలు :08


## మంత్రి పొంగులేటికి భారీగా స్వాగతం



ప్రజాపక్షం/జనగామ: జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి,శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటికి భారీగా స్వాగతం పలికారు. మంత్రి జనగామ చౌరస్తాకు రాగానే భారీగా బాణాసంచా పేల్చారు. మంత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయనకు భారీ గజమాల వేసి స్వాగతం పలికారు. అక్కడి నుండి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోటీ 77లక్షల రూపాయల విలువైన 16 చెత్త సేకరణ ఆటోలు, ఒక జెసిబిని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. 30 మంది శానిటరీ వర్కర్లు, 20 మంది డ్రైవర్లు, 4 ఎలక్ట్రిషియన్లకు నియామక పత్రాలు అందజేవారు. రెండు కోట్ల విలువైన డిపింగ్ యార్డ్ షెడ్ అండ్ మెషినరీ పనులు, 38 కోట్ల విలువైన మురుగునీటి శుద్ధి ప్లాంట్ పనులకు, 2.25 కోట్ల విలువైన తహాశీల్దార్ కార్యాలయ భవానికి శంకుస్థాపన చేశారు. పాఠశాలల్లో కోటి 92లక్షల 31వేలతో నిర్మాణం చేసే బాస్కెట్ బాల్ కోర్టు, సిసి రోడ, ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేశారు.

## డైనమిక్ కలెక్టర్..!

### సంజయ్‌కుమార్ ఝూకు ప్రశంసలు



ప్రజాపక్షం/జనగామ: డైనమిక్ కలెక్టర్. ఇది ఇప్పుడు జనగామలో అందరి నోట వినిపిస్తున్న మాట. జనగామ కలెక్టర్ సంజయ్‌కుమార్ ఝూ గురించి జనగామలోనే కాదు ఏకంగా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం ప్రశంసలు కురిపించారు. అధికారపక్షం, ప్రజలే కాదు ఒకప్పుడు విమర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం శనివారం జనగామ ప్రెస్టన్ మైదానంలో వేలాది మందితో జరిగిన సభలో డైనమిక్ కలెక్టర్ అంటూ సంబోధించారు. జనగామ జిల్లా కలెక్టర్ నిజంగా డైనమిక్ కలెక్టరే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సంజయ్ కుమార్ ఝూ సమర్థుడు అంటు సంబోధించారు. అదే కాదు భూ పరిరక్షణ కమిటిలోనూ జనగామ కలెక్టర్‌ను సభ్యులుగా చేర్చారు. ఇక జనగామలో ఆయన చేపడుతున్న కార్యక్రమాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్రతి సోమవారం గ్రీవెన్స్‌కు వెళ్లువలా ధరఖాస్తులు రావడంతో పాటు వాటి పరిష్కారానికి మార్గం సుగుమమం అవుతుంది. కొన్నింటిని అక్కడికి అక్కడే పరిష్కరిస్తున్నారు. ఇక బచ్చన్నపేటలో 150 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని కాపాడారు. జిల్లాలోని పలు మైనింగ్‌ల పర్మిషన్లు రద్దు చేశారు. ఇసుక విచ్చలవిడిగా తరలిస్తుండడంతో అడ్డుకట్ట వేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు కలెక్టరేట్‌లోనే డ్రా పద్ధతిలో కేటాయించడం, జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 500 మందిని గుర్తించి వారికి మంత్రి పొంగులేటి చేత ఇందిరమ్మ ఇంటి అర్హత పత్రాలు ఇప్పించడం, జిల్లాలో నిరుద్యోగ సమస్యలతో బాధపడుతున్న వారికి పారదర్శకంగా పరీక్షలు నిర్వయించి ఉద్యోగాలు ఇవ్వడం ఇలాంటివి ఎన్నో చూస్తుంటే జనగామ కలెక్టర్ నిజంగా డైనమిక్ అనే చెప్పాలి. కలెక్టర్ కొత్తగా వచ్చిన సందర్భంగా విమర్శలు చేసిన వారు సైతం ఇప్పుడు తప్పు మాట్లాడాం..తప్పు చేశామని నాలుక కరుచుకుంటున్న పరిస్థితి. దీనికి ప్రధాన కారణం కలెక్టర్‌గా సంజయ్‌కుమార్ ఝూ చేస్తున్న పనులు అని చెప్పాలి. అధికారుల బాధ్యత పెంచి ప్రజలకు సేవలు అందించాలనే అవగాహనకు వచ్చే విధంగా చేయడం, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల చెప్పిన వాటికంటే ప్రజలు చెప్పుకున్న వాటినే స్వీకరించి పరిష్కరించడం వంటి వాటితోనే ఆయనకు డైనమిక్ అనే పేరు వచ్చిందనే అభిప్రాయలు వ్యక్తం అవుతున్నాయి. జనగామ కలెక్టర్‌గా సంజయ్ కుమార్ ఝూ ఉన్నంత కాలం ప్రజలకు, న్యాయానికి మేలు జరుగుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేవనే అభిప్రాయలు వ్యక్తం అవుతన్నాయి. ఏదీ ఏమైనా డైనమిక్ కలెక్టర్ సంజయ్‌కుమార్ ఝూకు నిజంగా సెల్యూట్ చేయాల్సిందే.

## వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం




### వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించి, గ్రామ స్థాయి నుంచే అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ – జూనియర్ బాలురు, బాలికలు, పురుషులు, మహిళల విభాగాలతో పాటు ఇండియా యూత్ అండర్18 సెలెక్షన్ ట్రయల్ క్యాంప్ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు,నగర పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంతోమంది యువతకు ఉపయోగపడేలా, భవిష్యత్తులో ఎంతోమంది క్రీడాకారులను తయారు చేసే విధంగా క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రజాప్రతినిధులంతా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అవసరమైన నిధుల మంజూరుకు

తరువాయి 2లో....

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట



### ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణరావు

ప్రజాపక్షం/భూపాలపల్లి: గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంపిడిఓలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టడంతో పాటు గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని సూచించారు. డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధులను కూడా స్థానిక అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వలన భవిష్యత్తులో నీరు, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కార్యాచరణ తయారు చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్‌కార్డులు జారీ చేసి కూలీలను పెంచాలని పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు, ఫామ్ పాండ్స్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత మేరకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 2న నిర్వహించే ప్రత్యేక గ్రామసభల్లో గ్రామాభివృద్ధి పనులపై ప్రజలతో చర్చించి తీర్మాణాలు ఆమోదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్‌డిఓ బాలకృష్ణ, డిఎంఓ కౌసల్య దేవి, డిపిఓ శ్రీలత, ఎంపిడిఓలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకం అంటేనే... ప్రకృతితో మమేకం కావడమే

* డిసెంబర్‌లో 50 మంది విద్యార్థులను ఢిల్లీకి పంపండి
* మెదక్ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ హైమవతి




ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: పర్యాటక ప్రాంతాల సందర్శన అంటే కేవలం ఒక ప్రాంతాన్ని చూడడం మాత్రమే కాదని ఆ ప్రాంతానికి సంబంధించిన చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకోవడం,ప్రకృతితో మమేకం కావడమేనని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాదవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం పర్యటక శాఖ ఆధ్వర్యంలో రంగనాయక సాగర్ వద్ద 250 మంది విద్యార్థులు,అధికారులతో ఏర్పాటు చేసిన హెరిటేజ్ వాక్‌ను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతితో కలిసి రఘునందన్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఇలాంటి ఆహ్లాదకరమైన ప్రాంతంలో నిర్వహించడం పట్ల జిల్లా అధికార యంత్రంగాన్ని అభినందిస్తూ,అలాగే నవంబర్లో పిఎం శ్రీ స్కూళ్లలో 2 లక్షల రూపాయల చొప్పున టూరిజం కోసం ప్రభుత్వం ఇస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలకు పర్యాటక ప్రాంతాలలో విసిట్స్ నిర్వహించాలని సూచించారు. దేశంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన చర్యల వలన 14 సంవత్సరాల క్రితం ప్రపంచ పర్యాటక జాబితాలో 69వ స్థానంలో ఉన్న దేశం ప్రస్తుతం 39వ స్థానానికి అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రస్తుతం 175 దేశాల నుండి టూరిస్టులు మన దేశానికి వస్తున్నారని అన్నారు. డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరిగే పార్లమెంట్ శీతాకాలం సమావేశాలకు జిల్లా నుండి 50 మంది ఇంటర్మీడియట్,డిగ్రీ విద్యార్థులను ఎంపిక చేసి పంపించాలని, విద్యార్థులు పార్లమెంటు సమావేశాలు చూడడమే కాకుండా న్యూఢిల్లీలో పర్యాటక ప్రాంతాలను చూపిస్తానని, పర్యటనకు అవసరమైన అన్ని ఖర్చులను పెట్టుకుంటానని, విద్యార్థులను పంపించేందుకు ఏర్పాట్లు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఒగ్గు కథను చెప్పిన

తరువాయి 2లో....

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

ప్రజాపక్షం/జనగామటౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని అంకితభావంతో చదివి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జితేందర్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ నామని పావని కుమారి అధ్యక్షత వహించారు.ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని స్టాఫ్ సెక్రటరీ వై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ డా. వస్కుల శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి రవి ప్రసాద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/జనగామ: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియను రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామ్మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో భవన నిర్మాణ కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రామ్మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.హెల్త్ కార్డులు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని 26న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరగనున్న మల్టీపుల్ డే ధర్నాకు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, నాయకులు గంగరబోయిన మల్లేష్ రాజ్, సహాయ కార్యదర్శులు తుడుం మధు, అశోక్ బిక్షపతి, భూమయ్యపాల్గొన్నారు.

## ప్రజా నాయకుడిపై విమర్శలు సరికాదు

ప్రజాపక్షం/మహాదేవపూర్;ప్రజా నాయకుడు మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై అవగాహన లేకుండా విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ యువజన నాయకుడు నీరటి హరీష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.మంథని ప్రాంతంలో దళితులు,గిరిజనులు పేద బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న శ్రీధర్ బాబును విమర్శిస్తే ఊరుకునేది లేదని తెలిపారు.ప్రజానాయకుడు శ్రీధర్‌బాబును 45 సంవత్సరాలుగా మంథని ప్రజలు ఎన్నుకుంటున్నారంటేనే ప్రజా నాయకుడుగా వెలుగొందుతున్నాడని. ఇప్పటికైనా స్వార్థ రాజకీయాలు మాని అభివృద్ధికి సహకరించాలని ప్రజల కోసం నిరంతరం పాటుపడే నాయకుడిపై విమర్శలు చేయడమంటే ప్రజా సేవను అవమానించడమే అవుతుందని తెలిపారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

ప్రజాపక్షం/తరిగొప్పుల: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ 1 నుండి 2026 మార్చి 31 వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలో భాగంగా ఐదో రౌండ్ గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ భూక్యా రవి నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధి హామీ పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బి రవి, గ్రామ కార్యదర్శి రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గ్రామ పాలకవర్గసభ్యులు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి మోక్షం లేదా ?

### సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక 33వ వార్డు కౌన్సిలర్ అజయ్ సారధి రెడ్డి

ప్రజాపక్షం/మహబూబాబాద్: సాయిబాబా గుడి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి మోక్షం లేదా ఇంకెన్నాళ్లు ఇంకెన్నిళ్ల ఈ రహదారి సమస్యలు అంటూ స్థానికులు సిపిఐ నేతలతో కలిసి సిపిఐ 33 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో వార్డ్ కౌన్సిలర్ సిపిఐమున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి నాయకత్వంలో సాయిబాబా గుడి రోడ్‌లో నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ సుమారు నాలుగు సంవత్సరాలుగా సాయిబాబా గుడి రోడ్‌లో సాయిబాబా గుడి వైపున రోడ్డు డ్రైనేజీ నిర్మించకపోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న ఇంటి యజమానులు వ్యాపార యజమానులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అంతే కాకుండా సాయిబాబా దేవాలయానికి వచ్చే భక్తులు కూడా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన మున్సిపల్ పాలకమండలితో పాటు ముఖ్య ప్రజా ప్రతినిధులు సైతం గా పరిష్కారం చూపకుండా తీవ్ర కాలయాపన అవుతున్న ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. నిరసన ఆందోళనలో స్థానికులు మిఠింటి ఉపేందర్ యాదవ్, ధనుంజయ్, సిపిఐ నాయకులు నర్రా శ్రావణ్, కట్లోజు పాండురంగాచారి, కేదాస రమేష్, భానోత్ లింగయ్య నాయక్, పడిదల కవిత, నీలం వెంకటేశ్వర్లు, గాదం శ్యాం ప్రసాద్, యూసుఫ్, మంద శంకర్, తండా శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ

### కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రజాపక్షం/మహబూబాబాద్: పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్అన్నారు. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా శనివారం మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి పెద్ద చెరువు వద్ద జరిగిన పర్యాటక దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌ను గ్రామ ప్రజలు కోలాటం, చిరుతల రామాయణం, బతుకమ్మలు, బోనాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఘనంగా స్వాగతం పలికారు. పురాతన శివాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, జిల్లాలోని పర్యటక ప్రదేశాలపై పాఠశాల విద్యార్థులు వేసిన పెయింటింగ్, ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కురవి వీరభద్ర స్వామి ఆలయం, కందికొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, వెంకటేశ్వర ఆలయం నరసింహులపేట, బయ్యారం పెద్ద చెరువు, మత్తడి, అనంతారం, భీముని పాదం, గుంజేడు ముసలమ్మ తల్లి ఆలయం, పురాతనమైన ఆలయాలు ఏడు బావులు, కంబాలపల్లి పెద్ద చెరువు, గ్రీన్ హిల్స్ క్యాంపింగ్, పులి మడుగు క్యాంపింగ్, బయ్యారం జలపాతం, జిల్లాలోని పర్యటక ప్రదేశాలను విస్తృత ప్రచారం గావించుటకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ , జిల్లాకు చెందిన సినీ ప్రముఖులు, టీచర్స్, కవులు, రచయితలు, ప్రజా ప్రతినిధులు,యూట్యూబర్స్, జిల్లాలోని ప్రజలు ప్రముఖులు, విద్యార్థినీ, విద్యార్థులు ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని పర్యటక ప్రదేశాల ద్వారా గ్రామాలు జిల్లా అభివృద్ధి చెందుతుందని, జిల్లాలో 49 శాతం అడవి ఉందని అందులో ఎంతో అద్భుతమైన టూరిజం స్పాట్స్ ఉన్నాయని, కల్చర్, టెంపుల్ , ఎకో, అన్ని రకాల టూరిజం మన జిల్లాలో కలదని, ప్రతి ఒక్కరూ ఆ విషయాలపై ప్రమోట్ చేయాలన్నారు. ఫారెస్ట్ అధికారులు, టూరిజం నోడల్ అధికారి, బాధ్యతాయుతమైన టూరిజంను పెంపొందించడం కోసం కృషి చేయాలన్నారు,పాఠశాలలలో యువ టూరిజం క్లబ్బులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో కీలక భూమిక పోషించిన తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులను, స్థానిక గ్రామ కళాకారులను, విద్యార్థినీ, విద్యార్థులను, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన వివిధ పాఠశాలల పిల్లలను గ్రామ కళాకారులను, శాలువా మెమెంటోతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్, జిల్లా అధికారులు, స్థానిక సర్పంచ్ చిరకా వసంత ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కమటం యాకన్న, గ్రామ ప్రజలు ప్రజలు కె.సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ జ్ఞానానికి రంగస్థల నైపుణ్యాలు జోడిస్తే మంచి ఫలితాలు

### జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్



ప్రజాపక్షం/ములుగు: శాస్త్రీయ జ్ఞానాన్ని రంగస్థల నైపుణ్యాలతో మేళవించి బోధిస్తే విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుని ఎక్కువకాలం గుర్తుంచుకుంటారని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అన్నారు. వచన రూపంలో నేర్చుకోవడం కంటే పాటలు, నాటికలు, కథలు నేర్చుకుంటే అంశాలు విద్యార్థుల హృదయాలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ములుగు జిల్లా జవహర్‌నగర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సోమవారం జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. అప్పని జయదేవ్ అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 15 మంది విద్యార్థి బృందాలు పాల్గొన్నాయి. పోటీల్లో దేవగిరిపట్నం మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థుల బృందం ప్రథమ స్థానం సాధించింది. ములుగు బిట్స్ ఉన్నత పాఠశాల బృందం ద్వితీయ స్థానంలో, బండారుపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల, వెంకటాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల జవహర్ నగర్ విద్యార్థుల బృందాలు తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రథమ స్థానంలో నిలిచిన దేవగిరిపట్నం మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల బృందం ఈ నెల 22న జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో పాల్గొంటుందని అప్పని జయదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# 27,28 తేదీలలో భగత సింగ్ జయంతి ఉత్సవాలు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్



ప్రజాపక్షం/భూపాలపల్లి ;ఈనెల 27,28 ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలోఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కమార్ మాట్లాడుతూ ఈ నెల 27.28లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు.అదే విధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్,ఫీజు రీఎంబర్స్‌మెంట్ తక్షణమే విడదల చేయాలని అన్నారు.జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు,కళాశాల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్,అవినాష్,అఖిల్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకం అంటేనే... ప్రకృతితో మమేకం కావడమే

(మొదటి పేజీ తరువాయి)

తక్షణమే చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ టూరిజం అంటే కేవలం మీద విహార యాత్ర అంటాం,ఈ మధ్యకాలంలో వేరే వేరే దేశాలు వెళ్లి చూస్తున్నాం,అదే విధంగా మన జిల్లాలో, మన రాష్ట్రంలో ఏముందో ముందు మన తెలుసుకోవాలన్నారు. మన చరిత్ర మనం తెలుసుకోవాలి. మన జిల్లాకు కూడా అనేక రకమైన టూరిజం ప్లేసెస్,ఆధ్యాత్మిక కేంద్రాలు ఉన్నాయన్నారు. అదే రకంగా విహారానికి సంబంధించిన రంగనాయక సాగర్, మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్, ఎల్లమ్మ చెరువు, ప్రముఖ ఆలయాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలు అన్నిటిని కూడా పిల్లలకు విడుదలవారీగా చూపిస్తామన్నారు. మండల జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలలో విజయం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్,ఆర్‌డిఓ సదానందం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, నోడల్ అధికారి విజయ్ భార్గవ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు యాదగిరి, మహేందర్, అధికారులు విద్యార్థులు,ప్రజాప్రతినిధులపాల్గొన్నారు.

# వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. స్టేడియం అభివృద్ధిని కేవలం ఒక క్రీడా మైదానంగా కాకుండా స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేలా సమగ్ర రూపకల్పన చేయాలనే ఆలో చనతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, గ్రా మస్థాయి నుంచి ప్రతిభను గుర్తించి వారికి శిక్షణ, ప్రోత్సాహం అంది ంచాల్సిన అవసరం ఉందన్నారు.క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కొద్దిమందికే పరిమితం కాకుండా, ఎక్కువ మంది ప్రతిభావంతులు ఉన్నత స్థాయికి ఎదిగేలా కింది స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలని నగర పోలీస్ కమిషనర్ శ్వేత సూచించడం మంచి ఆలోచన అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించి, ప్రతిభావంతులైన యువతకు అవస రమైన శిక్షణ, వసతులు అందించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతి నిధులు, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేస్తాయని ఎమ్మెల్యే తె లిపారు.క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని, యువత క్రీడలను తమ భవిష్యత్తుకు బలమైన పునాదిగా మలుచుకోవాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలు పునిచ్చారు.అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# నెక్కొండకు న్యాయస్థానం మంజూరు చేయాలి

ప్రజాపక్షం/నెక్కొండ: రాష్ట్రంలో 200 కొత్త న్యాయస్థానాలు మంజూరైనట్లు వివిధ పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో నెక్కొండ మండల కేంద్రానికి కూడా ఒక న్యాయస్థానం మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు. నెక్కొండతో పాటు చుట్టుప్రక్కల మండలాల ప్రజలు న్యాయపరమైన అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సహజ కవి రాపాక శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ నాయకులు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇదునూరి యాకయ్య, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, వ్యాపారస్తులు నెక్కొండకు న్యాయస్థానం మంజూరు చేయాలని కోరారు. నెక్కొండలో కోర్టు ఏర్పాటైతే మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారికి న్యాయ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి నెక్కొండకు న్యాయస్థానం మంజూరయ్యేలా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# గణేష్ లడ్డూను మాజీ మంత్రికి అందజేత

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కోలుకొండ గ్రామంలోని వినాయక యూత్ అసోసియేషన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపును కోరుతూ జిల్లా యువజన నాయకుడు కోతి ప్రవీణ్ గౌడ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నవరాత్రి పూజలు అందుకున్న లడ్డును రూ.18516 రూపాయలకు కైవసం చేసుకుని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎర్రబెల్లి చా రిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎర్రబెల్లి ఉష దయాకర్‌రావుకు బహుమతిగా అందజేయనట్లు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భీముని పాదం అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## కలెక్టర్ కు ఇడిసి చైర్మన్ రజిత నాయక్ విజ్ఞప్తి



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రకృతి సోయగాలకు నెలవైన భీముని పాదం జలపాతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని భీమునిపాదం ఎకోడెవలప్‌మెంట్ కమిటీ(ఈడీసీ) చైర్మన్ రజిత నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు పెద్ద సంఖ్యలో భీమునిపాదాన్ని సందర్శిస్తున్నప్పటికీ వారికి అవసర మైన కనీస సౌకర్యాలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆమె పుర్కొన్నారు.భీముని పాదం ప్రాంతంలో త్రాగునీరు మెరుగైన రహదారి రవాణా సౌకర్యం పారిశుధ్యం మరుగుదొడ్ల తది తర మౌలిక వసతులు అత్యవసరంగా కల్పించాల్సిన అవసరం ఉందని రజిత నాయక్ తెలిపారు.పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత సౌకర్యాలు సరిపోవడం లేదని అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రకృతి అందాలకు పెట్టింది పేరు అయిన భీముని పాదాన్ని పర్యాటక మ్యాప్‌లో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని రజిత నాయక్ అన్నారు. భీముని పాదం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి సంబంధిత శాఖల సమన్వయంతో పనులు చేపడితే ఈ ప్రాంతం జిల్లాలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందన్నారు. భీమునిపాదం అభివృద్ధి కోసం ఈడీసీ తరఫున అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రజిత నాయక్ తెలిపారు. ప్రభుత్వం జిల్లా యంత్రాంగం స్పందించి పర్యాటకుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీ భూమిని ఆక్రమించారని ఫిర్యాదు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామపంచాయితీ పరిధిలోని భూమిని గ్రామానికి చెందిన ఓ ఎన్ఆర్ఐ అక్రమించారని గ్రామ మాజీసర్పంచ్ గాదె ధర్మారెడ్డి శుక్రవారం హనుమకొండ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని శనివారం తెలిపారు.ఈసందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయితీకి చెందిన భూపరిధిని ప్రభుత్వ అధికారులు పరిశీలించి అక్రమితులనుకఠినంగాశిక్షించాలనితెలిపారు.

**ఆరోపణలు ఖండించిన ఎన్ఆర్ఐ దేవేందర్ :** తనపై వచ్చిన ఆరోపణలను గాదె దేవేందర్ రెడ్డి ఖండించారు.తాను గ్రామపంచాయితీ భూమిని ఆక్రమించుకోలేదని తాను కొనుగోలు చేసిన భూమి హద్దులలోనే ఉన్నాని అక్రమంగా ఆక్రమించినట్లు అధికారులు పరిశీలన చేసి ఏశిక్షవిధి టచినా భరిస్తానని తెలిపారు.

# వరసిద్ది సిల్క్స్‌ను ప్రారంభించిన డిసిసి అధ్యక్షుడు ఇనగాల

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ చౌరస్తా పోలీస్ స్టేషన్ ఎదుర్గూగా నూతనంగా ఏర్పాటు చేసిన వరసిద్ది సిల్క్స్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొప్రయిటర్ పబ్బ శ్రీధర్ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నూతన వస్త్ర దుకాణాన్ని పరిశీలించి, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. హనుమకొండ నగర ప్రజలకు అందుబాటు ధరల్లో, నాణ్యమైన, అధునాతన డిజైన్ల వస్త్రాలను అందిస్తూ ఈ వ్యాపారం విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# యాదగిరి గుట్టలో ఆదివారం ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు

**ప్రజాపక్షం/రాయపర్తి:** యాదగిరిగుట్టలో ఆదివారం జరిగే తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సుకు ఉద్యమకారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు ఎనగందుల శ్యాంసుందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఛలో యాదగిరి గుట్ట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సదానిి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు హపావత్ పంతులు, మండల ప్రధాన కార్యదర్శి రావు రాజిరెడ్డి, మండల నాయకులు మునావత్ బికు నాయక్, మునావత్ లక్ష్మణ్ నాయక్, మునవత్ సేవిలాల్ నాయక్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, బోడ పట్ల నారాయణ, గిద్దె వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో పది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు పాల్గొని భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, మహిళా సంఘాల సభ్యులు ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపించే లక్ష్యంతో అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలు సంఘటితంగా ముందుకు సాగి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడానికి ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు పెట్రోల్ బంకులు, ఆర్‌టిసి బస్సుల నిర్వహణ, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి ఆదాయ వనరులను మహిళా సంఘాలకు అందజేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ గంధం సారయ్య, సర్పంచ్‌లు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల పోరాట తెగువను ప్రపంచానికి చాటిన వీర వనిత

## బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన పోరాటంలో తెలంగాణ ప్రజల పోరాట తెగువను ప్రపంచానికి చాటిన వీర వనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ మహిళా చైతన్యానికి, సంబ్బంధ వర్గాల ప్రతీకగా నిలిచిందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. 131 వ జయంతి సందర్భంగా వరంగల్ కొత్తవాడలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ నాడు నిజాం రాక్షస పాలనకు వ్యతిరేకంగా భూస్వామ్య దోపిడీకి, దౌర్జన్యాలకు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ధైర్య సాహసాలతో చురుకైన పాత్ర నిర్వహించి తెలంగాణ ఉద్యమకారిణి గా నిలిచిందన్నారు. నిరుపేద రజక కుటుంబంలో జన్మించిన ఐలమ్మ దున్నే వాడికి భూమి కావాలని సంఘం అండదండలతో పోరాడి తొలి భూ పోరాటానికి నాంది పలికిందన్నారు. విసునూరు దేశముఖ్, గుండాల, రజాకారుల అరాచకాలకు వ్యతిరేకంగా పాలకుర్తిలో కూలి సంఘంలో చేరి తాము కౌలుకు తీసుకున్న భూమిలో పండించిన పంటను దక్కించుకునేందుకు దొర ఎవదురా అంటూ దొరతనాన్ని ప్రశ్నించి కొంగు నడుముకు చుట్టి కొడవలిచేపట్టి చేసిన పోరాటం చరిత్రలో నిలిచిందన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. ఈ కార్యక్రమంలో సామల రవి, సుమన్, సయ్యద్ హఫీజ్, అశోక్, రమాదేవి ,పుణ్యవతి, కళా సంపూర్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీని జిల్లా వ్యవసాయ అధి కారి విజయ్ చంద్ర మాదన్నపేటలో ఫార్మర్ రిజిస్ట్రీ కా ర్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ఆయన మాట్లాడు తూ... ఫార్మర్ రిజిస్ట్రీని ఇప్పటివరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చినటువంటి రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలి పారు. ఎరువుల కొనుగోలు ధాన్యం విక్రయం చడంలోను తప్పనిసరిగా రైతు రిజిస్టర్ ఫార్మర్ హిస్టరీ అవసరం ఉంటుందని తెలి పారు. ఫార్మర్ రిజిస్ట్రీ కోసం సంబంధిత ఏఈవో లను దగ్గరలో ఉన్న మీ సేవ సెంటర్లను కామన్ సర్వీస్ సెంటర్లలో చేసుకోవాలని చెప్పారు.మండల వ్యవసా య అధికారి వేణు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రతాప్‌లు పాల్గొన్నారు.

# 30న ఎమ్మార్పీఎస్, ఎన్ఎస్పి, ఎంఎస్ఎఫ్ మహా సదస్సు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 30న ఎమ్మార్పీఎస్, ఎన్ఎస్పి, ఎంఎస్ఎఫ్ మహా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ ప్రతినిధి కళ్ళపెల్లి ప్రణయ్ దీప్‌మాదిగ అన్నారు. నర్సంపేట పట్టణంలోని కాకతీయ కళాతోరణం ఎదుట కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ లోని నర్సంపేట మండలంలోని మాదిగ జాతి యువకులకు. నిరుద్యోగులకు. విద్యార్థులు ఈ నెల 30న ఐఎంఎ హాల్ హాజరై సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఉద్యమ ప్రతినిధులు సభ అధ్యక్షులుగా వికాస్ మాదిగ, నర్సంపేట నియోజవర్గ ఇన్చార్జి చింతసిద్ధు, రాహుల్, మున్నా, రేయాన్, నరేష్, నవీన్, వినయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

# ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ జయంతి వేడకలను గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, ఎంఎల్‌సి బస్వరాజ్ సారయ్య, మాజీ రాజ్యసభ సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని మన్మోహన్ సింగ్ సేవలను స్మరించుకున్నారు.

# ఎంజిఎం ఎదుట ప్రధాన రహదారిని వెంటనే పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎంజిఎం ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి దుస్థితిపై అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారని ఆరోపిస్తూ ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎంజిఎం సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ రహదారిపై అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు చేరడంతో అవి కనిపించక ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, బస్సుల డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాత్రివేళ ప్రమాదాలు ముప్పు మరింత ఎక్కువగా ఉందన్నారు. ఎంజిఎం ఆసుపత్రికి నిత్యం రోగులు, వారి బంధువులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, రహదారి దుస్థితితో వారు అవస్థలు పడుతున్నారని చెప్పారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రహదారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిడబ్ల్యుఎంసి, ఆర్అండ్‌బి అధికారులు సంయుక్తంగా రహదారిని పరిశీలించి మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుధీర్, సహాయ కార్యదర్శి తాత స్వాతి, ఉపాధ్యక్షుడు జగదీష్, నాయకులు రజిని, బబ్రి, ఉదయశ్రీ, షమీనా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సమాచార హక్కు చట్టంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆదివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై సమాచార హక్కు చట్టం ఆవశ్యకత, ప్రజలకు ఉన్న హక్కులు, సమాచారాన్ని పొందే విధానం తదితర అంశాలపై ప్రసంగించనున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు అందుబాటులో ఉన్న కీలకమైన హక్కుల్లో సమాచార హక్కు చట్టం ఒకటని, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో ఇది ఎంతో కీలకమని నిర్వాహకులు తెలిపారు. సాధారణ ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, చట్టాన్ని సక్రమంగా వినియోగించుకునేలా ఈ సదస్సు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్, స్పందన ఫౌండేషన్, ఆనందలహరి సాంస్కృతిక సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈసదస్సుకు ప్రజలు, యువత, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై సమాచార హక్కు చట్టంపై అవగాహన పొందాలని నిర్వాహకులు కోరారు.

## జాతీయ స్థాయి ఎంటిఐకి "ఆర్యభట్ట" విద్యార్థులు

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** అసోసియేషన్ ఆఫ్ మాథెమాటిక్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా (ఎంటిఐ) వారు దేశవ్యాప్తంగా ఆగస్టు 30న ఆదివారం నాడు నిర్వహించిన నేషనల్ మాథెమాటిక్స్ టాలెంట్ కాంటెస్ట్ (ఎన్ఎంటిసి)లో ఆర్యభట్ట పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షకు ఎంపిక కాబడినారు.ఎంపికైన వారిలో 9వ తరగతికి చెందిన పోగు కుశాల్ చంద్ర జూనియర్స్ లెవల్లో, 8వ తరగతికి చెందిన భారత సృహాస్ చంద్ర సబ్ జూనియర్స్ లెవల్ లో ఉన్నారు. ఈ ఇద్దరు విద్యార్థులు అక్టోబర్ 25, 2026 నాడు జరిగే జాతీయ స్థాయి పరీక్షకు హాజరు అవుతారని, ఈ ఇద్దరు విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ భారత నరేష్ చంద్ర,భారత వీణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## అండర్-17 కబడ్డీ పోటీలకు ముల్కనూర్ విద్యార్థిని ఎంపిక

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలలో ముల్కనూర్ మోడల్ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబర్చింది. మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎల్సూరి శ్రావణి అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు.

## ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం

**ప్రజాపక్షం/కమలాపూర్:** స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా చేపట్టిన ఊరు కోసం ఒక రోజు శ్రమదానం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున 20వ వారం 4వ వార్డులో నిర్వహించారు. వార్డులోని శ్రమదానం నిర్వహించి ముళ్ళపోదలు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, వార్డు సభ్యులు, నాయకులు మర్క అశోక్, ఆవునూరి తిరుపతి, పిల్లి సతీష్, ఎండపెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, తుమ్మ రాజేష్, గంధసిరి బిక్షపతి, పల్లు ఐలయ్య, సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

## జఫర్గడ్ మార్కెట్ యార్డులో కూలిన గోడ పరిశీలన

**ప్రజాపక్షం/జఫర్గఢ్:** స్టేషన్ఘనపూర్ మార్కెట్ కమిటీ పరిధిలోని జఫర్గడ్ సబ్ మార్కెట్ యార్డులో కూలిన గోడను మార్కెట్ కమిటీ డైరక్టర్ ఇల్లందుల బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలిన గోడ ప్రాంతాన్ని పరిశీలించి, యార్డులో నెలకొన్న పరిస్థితులపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మార్కెట్ యార్డులో మౌళిక వసతులను మెరుగుపరుచడంతో పాటు రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు మార్కెట్ తరుపున చర్యలు తీసుకుంటామని బాబు తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతానికి డివిజన్ కమిటీల పునర్నిర్మాణం

### హనుమకొండ డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**ప్రజాపక్షం/కాజీపేట :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షుల సూచన మేరకు గతంలో రద్దయిన డివిజన్ కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు సూచన మేరకు 44, 45, 46 డివిజన్ల అధ్యక్షులు జక్కుల సదానందం, కర్ర హరీష్ రెడ్డి, వస్కుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో భట్టుపల్లి లోని ఎజీఆర్ గార్డెన్స్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కమిటీల భర్తీ జరుగుతోందని తెలిపారు. ప్రతి డివిజన్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములై డివిజన్ కమిటీల నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.44, 45, 46,64వ డివిజన్ల కమిటీల భర్తీ కోసం 45 వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించబడిన డివిజన్ ఇంచార్జ్ లు కొయ్యాడ శ్రీనివాస్, శనిగరపు వీరేశలింగం, పాలెం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ పునర్నిర్మాణ ప్రక్రియ క్రమశిక్షణతో, సమయపాలనతో జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుల తో పాటు ఎస్సీ సెల్ చైర్మన్ అరూరి సాంబయ్య, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో శుక్రవారం సంత నిర్వహించాలని వినతి

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రతి శుక్రవారం అన్ని రకాల కూరగాయలు (ఆల్ వెజిటేబుల్స్),నిత్యవసర వస్తువులతో కూడిన వార సంత(అంగడి) నిర్వహించాలని కోరుతూ శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్కు స్థానికులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల కేంద్రమైన ఎల్కతుర్తిలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,స్థానికులు నిత్యవసరాలు,తాజా కూరగాయల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వారంలో ఒకరోజు ప్రత్యేకంగా అంగడి ఏర్పాటు చేస్తే ప్రజలందరికీ ఒకే చోట అన్ని రకాల వస్తువులు అందుబాటులోకి వస్తాయని వివరించారు.ముఖ్యంగా నిరుపేదలు,మధ్యతరగతి ప్రజలకు ఈ వార సంత ఎంతో ఊరట నిస్తుందని పేర్కొన్నారు.కావున గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రతి శుక్రవారం అంగడి నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ వినతిపత్రం అందుకున్న కార్యదర్శి శ్రీనివాస్ స్పందిస్తూ..ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోడిశాల రాజయ్య గౌడ్ ఉప సర్పంచ్,మునిగడప శేషగిరి మాజీ వైస్ చైర్మన్ సింగిల్ విండో సొసైటీ,గోడిశాల రాజయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ లెవెల్ కారు పార్కింగ్ ఏర్పాటుపై సమీక్ష



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ నగరంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి సంబంధించి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, జీడబ్ల్యుఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, సిటీ ప్లానర్ రవీంద్ర రెడేకర్ లతో ఎమ్మెల్యే మల్టీ లెవెల్ కారు పార్కింగ్ ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షించారు. హనుమకొండలోని అశోక జంక్షన్ సమీపంలోని ఉన్న మున్సిపల్ స్థలంలో మల్టీ లెవెల్ కారు పార్కింగ్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై సమావేశంలో ఎమ్మెల్యే చర్చించారు.హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కన్సల్టెంట్ ప్రతినిధులు పాల్గొని హనుమకొండలో ఏర్పాటు చేయనున్న మల్టీ లెవెల్ కారు పార్కింగ్ గురించిన ప్రతిపాదనలను పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతిపాదిత స్థలంలో పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ రద్దీ, పార్కింగ్ సమస్యలకు పరిష్కారం లభించనుంది.

# 28నుండి ఖమ్మంలో ఎఐకెఎంఎస్ నాలుగవ జాతీయ మహాసభలు

### ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఈనెల 28,29,30 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) నాల్గవ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు తెలిపారు. శనివారం కాళోజి జంక్షన్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. 28వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రజా ప్రదర్శన ఉంటుందని మధ్యాహ్నం రెండు గంటలకు ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందన్నారు.ఈ సభకు ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తారని జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశిష్ మిట్టల్ తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు మామిడాల బిక్షపతి గౌని ఐలయ్య లతోపాటు ఒడిస్సా పశ్చిమబెంగాల్ ఉత్తర ప్రదేశ్ పంజాబ్ బీహార్ అస్సాం తదితర రాష్ట్రాల నాయకులు ప్రసంగిస్తారని తెలిపారు.29,30 తేదీలలో ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు.ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి ప్రారంభ ఉపన్యాసం చేస్తారని ఆయన తెలిపారు.ఈ మహాసభలలో కార్పొరేట్ వ్యవసాయ రంగం బలవంతపు బలవంతపు భూసేకరణ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు రుణమాఫీ చట్టం గ్రామీణ ఉపాధి హామీ పథకం మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ నిర్బంధం పర్యావరణం మొదలగు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. సభలను జయప్రదం చేయాలని రైతు కూలీలతో పాటు వివిధ వర్గాల ప్రజలను ఆయన కోరారు.కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి బండి వెంకటేశ్వర్లు, నాయకులు ఇనుముల కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు బండి కుమార్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగుల రంజిత్ కుమార్, అఖిల్ జట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు,మేకల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు జరుపాలి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సహకార సంఘాలు ప్రైమరీ సొసైటీ ఎన్నికలు జరుపుకోవాలని పశు సవంర్థక శాఖ, షిప్ జిల్లా ఏడి టి బాల కిషన్ సొసైటీలకు పిలుపునిచ్చారు. శనివారం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల పెంపకం దార్ల అవగాహన సదస్సు ముల్కనూర్ లోని స్వతంత్ర సమరయోధుల భవన్ లో జీఎంపిఎస్ మండల అధ్యక్షులు ఆదరి రవీందర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకిషన్ మాట్లాడుతూ సొసైటీ ఎన్నికల పదవీకాలం అయిపోయి సుమారు 10 సంవత్సరాలు అవుతున్నదని, తిరిగి జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలు మళ్లీ ఎన్నికలు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.గతంలో ఎన్నికలు సంర్థక శాఖ ఆధీనంలో జరిగేవి ఇప్పుడు ప్రభుత్వం ఈ సొసైటీలను సహకార చట్టపదలోకి తేవడంతో సహకారచట్టం ప్రకారం సొసైటీ సభ్యుల ఓటర్ లిస్టు తయారుచేసి సహకార చట్ట అనుమతితో ఎన్నికలు జరుపుకోవాలని ఆయన అన్నారు ఎన్నికలు జరుపుకోవాలని ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అందవని ఆయన తెలిపారు వెంటనే సభ్యుల ఓటర్ లిస్టు తయారుచేసి ఎన్నికల జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## సుగుణ గ్యాస్ట్రో కేర్ సెంటర్ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నగరంలోని కాకాజీ కాలనీ లోని డాక్టర్ రాకేష్ కిరణ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుగుణ గ్యాస్ట్రో కేర్ సెంటర్ ను శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందజేయాలని వారు సూచించారు. బయట ఆయిల్ ఫుడ్ తీసుకోవడం వలన గ్యాస్ట్రో సమస్యలు ఏర్పడుతున్నాయని నాణ్యమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని మన ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాకేష్ కిరణ్ మాట్లాడుతూ మావద్ద ప్రత్యేక గ్యాస్ట్రో వైద్య సేవలను అందించడం జరుగుతుందని కడుపులో మంట కడుపులో ఉబ్బరం ఛాతిలో మంట,అజీర్తి,పుల్లని త్రేన్పులు,కడుపులో అల్సర్ (పుండ్లు), రక్తపు వాంతులు / విరేచనాలు,దీర్ఘకాలిక విరేచనాలు, ఆహారం మింగడంలో ఇబ్బంది,మలబద్దకం,ఫుడ్ పాయిజనింగ్, లివర్ సిర్రోసిస్, పచ్చ కామెర్లు (జాండిస్),లివర్ వ్యాధులు,కడుపులో క్యాన్సర్,పేగు పూత , గాల్ బ్లాడర్ రాళ్ళు పిత్తాశయం,గాల్ బ్లాడర్,బైల్ డక్ట్ క్యాన్సర్, పైల్స్ అర్శమొలలు,ప్రేగులో క్షయ టి.బి.,పాంక్రియాటైటిస్,వైరల్ హెపటైటిస్,ఎ,బి,సి,డి,ఇ,కడుపులో నీరు రావడం,మద్యపానంలో వచ్చు లివర్ జబ్బులు,, యాసిడ్ మింగిన వారికి చికిత్స,పెద్ద ప్రేగు క్యాన్సర్, ఆకటి మంద గించడం,లివర్ పై కొవ్వు చేరడం వంటి ఎమర్జెన్సీ సేవలను అందిస్తామని తెలిపారు.అలాగే నాణెములు, పిన్నీసులు, చేపముల్లు, ఎముకలు అన్నవాహికలో అడ్డుపడుట మొదలగు వాటిని చూసి తీయుటకు మావద్ద ప్రత్యేక వైద్య పరికరములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎండోస్కోపి కొలనోస్కోపి ద్వారా ప్రత్యేక వైద్య చికిత్స సేవలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాళీ ప్రసాద్ , కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, స్థానిక కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్ జక్కుల, రవీందర్ యాదవ్, తోట వెంకన్న, బొజ్జ సమ్మయ్య యాదవ్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ బాధ్యులను కఠినంగా శిక్షించాలి: సిపిఐ

**ప్రజాపక్షం/జఫర్గడ్:** ఓటు చోరీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, తక్షణమేసిఇసి పదవి నుంచి జ్ఞానేష్ కుమార్ను తొలగించి కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి జువారి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని రామాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ను పదవి నుంచి తొలగించాలని, సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూర్ నిసా, సీపీఐ మండల సహాయ కార్యదర్శి సమ్మయ్య, యాకూబ్ పాషా, బుచ్చయ్య, దూదయ్య, సత్తయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బ రమేశ్‌గుప్తా అస్వస్థతకు గురికావడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వారి స్వగృహానికి వేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, ఆత్మకమిటి మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్, ముద్దగల్ల లక్ష్మి నర్సయ్య, పోచాగౌడ్, కొండల్ తదితరులున్నారు.

## క్రీడాకారుల అభ్యున్నతికి శాయశక్తుల కృషి



ప్రజాపక్షం/శివ్వంపేట : క్రీడాకారుల అభ్యున్నతికి శాయశక్తుల కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నగొట్టిముక్క జడ్పీపాఠశాలకు తన సొంత నిధులతో వాలీబాల్ నేషనల్ క్రీడాకారుడు సంద్ర వినోద్ ద్వారా విద్యార్థులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతినిత్యం క్రీడాకారులు సాధన చేయడం కసం వాలీబాల్ కిట్లు అవసరం ఉందని గమనించిన మాజీ జడ్పీటీసీ వెంటనే స్పందించి విద్యార్థులకు అవసరమయ్యే ప్రతీ సహాయ సహకారాన్ని అందిస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందుమతి, రాజేందర్‌రెడ్డి, లింగోజిగూడ శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డులో పిన్ నంబర్ మారడంపై ఆందోళన



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో స్మార్ట్ రేషన్‌కార్డుల్లో పిన్ నంబర్ మారడంపై గ్రామస్థులు శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రేషన్‌కార్డుల్లో పిన్ కోడ్ నంబర్ తప్పుగా ముద్రించడం జరిగిందని, వెంటనే అధికారులు పిన్‌కోడ్ నంబర్‌ను సరిచేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, మాజీ ఉపసర్పంచ్ చింతస్వామి, బబ్బురి వెంకటేష్, శ్రీధర్‌గౌడ్, చింత బాగయ్య, పెద్దపులి శంకర్, బుర్ర పెద్దపోచాగౌడ్, ముత్యాలు, శ్రీను, గణేష్, సీఆర్‌ఐ సత్తి తదతరులు ఉన్నారు.

## నేడు రేగోడ్ విద్యుత్ అంతరాయం

ప్రజాపక్షం/రేగోడు: రేగోడ్ త్రీఫేస్ విద్యుత్ లైన్ మరమతుల కారణంగా మండల కేంద్రం రేగోడు లో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ నరసింహులు తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సందడి...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే పార్టీ శనివారం ఐఎంఎ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు ఆనవాయితీగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతోపాటు సమాజ అవగాహన కోసం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి మానసిక పరిపక్వత కల్పించే ప్రయత్నం చేయడం కళాశాల ప్రత్యేకత అని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీనియర్ విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జానపద, సాంప్రదాయ నృత్యాలు, లఘు నాటికలు, పాటలతో హోరేత్తించారు. కళాశాల మహిళా సుమాలు నిధి నుండి కళాశాల టాపర్గా నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2100 చొప్పున చెక్కులను కళాశాల ప్రిన్సిపల్ జీవన్‌కుమార్ అందజేశారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్వేత, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణదేవి, కిషోర్, హరిప్రసాద్, డాక్టర్ స్వప్న, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజల కలకలం భయ బ్రాంతుల్లో ప్రజలు

ప్రజాపక్షం / హుస్నాబాద్ / అక్కన్నపేట : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపెల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చెరువు కట్టపై బస్స్ స్టాండ్ దగ్గర గుర్తు తెలియని వారు క్షుద్ర పూజలు నిర్వహించడంతో ప్రజలు ఒక్కసారి భయాందోళనకు గురిఅయ్యారు. క్షుద్రపూజలు నిర్వహించినట్లు తెలుసుకున్న గ్రామ ప్రజలు సంఘటన ప్రదేశానికి వచ్చి చూడగా అక్కడ మహిళ బొమ్మకు కుంకుమ పోకలు కర్జురలు కుడుకలు రంగు రంగుల నూతన వస్త్రాలు నిమ్మకాయలు కొసి పసుపు చల్లి పూజలు నిర్వహించారు. ఈ సంఘటతో ఆయా గ్రామల ప్రజలు వచ్చి చూసి పోతున్నారు. గత రెండు రోజుల క్రితం హుస్నాబాద్ పట్టణంలో వైకుంఠ ప్రదేశంలో గుర్తు తెలియని రాని వ్యక్తి గోరిపై పడుకుని పూజలు నిర్వహించి మరుసటి రోజు వైకుంఠ దామం ప్రక్కన మామిడి తోటలో పూజలు నిర్వహిస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తిని ఆదుపులోకి తీసుకుని వివరాలు తెలుసుకుని వదిలిపెట్టారు. రెండు రోజుల వ్యవదిలో చౌటపెల్లిలో ఈ సంఘటన జరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ లాంటి సంఘటన మరో సారి జరగకుండ పోలీసులు నిఘూ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

## టూరిజం అభివృద్ధిలో కలెక్టర్‌కు అరుదైన గౌరవం



ప్రజాపక్షం / మెదక్ : ప్రపంచ పర్యాటక దినోత్సవం (వరల్డ్ టూరిజం డే) పురస్కరించుకుని హైదరాబాద్ శిల్పారామం లోని రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతిమ్మా సింగ్ కు ప్రతిష్ఠాత్మక ఉత్తమ పర్యాటక ప్రతిభ అవార్డు లభించింది. రాష్ట్ర రాజధానిలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా విచ్చేసి, జిల్లా కలెక్టర్ కు అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి, చారిత్రక కట్టడాల సంరక్షణకు, పర్యాటకులకు కల్పించిన మెరుగైన వసతుల విషయంలో జిల్లా యంత్రాంగం చూపిన అద్భుత ప్రతిభకు గానూ ఈ పురస్కారం దక్కింది.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటిని పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడంలో జిల్లా మెదక్ కలెక్టర్ తీసుకున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అవార్డు గ్రహీత, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం వెనుక జిల్లా పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది మీడియా,ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. ఈ పురస్కారం తమపై బాధ్యతను మరింత పెంచిందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్‌కు అభినందనలు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్, జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు .

## ప్రజల సుభిక్షంగా ఉండాలని మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి



ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల కేంద్రంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యను దర్శించుకున్న మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి శుక్రవారం రాత్రి మండపంలో కొలువుదీరిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూగణేష్ నవరాత్రి ఉత్సవాలు కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాదని, ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చే సనాతన హిందూ ధర్మ సాంస్కృతిక ఉత్సవమని అన్నారు. విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అల్లాదుర్గం ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని గణపతిని కోరుకున్నట్లు తెలిపారు.వినాయక మండప నిర్వాహకులను, యువకులను ఆయన అభినందించారు. భక్తి శ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, స్థానిక ప్రజలు భక్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేగోడ్ లో గణపతికి ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/రేగోడ్: మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలో హనుమాన్ మందిర్ వద్ద గణపతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన సందర్భంగా లడ్డూ ప్రసాదం 50 వేలకు లడ్డూ ప్రసాదం దక్కించుకున్న భానుప్రసాద్ ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు గ్రామ పెద్దలు, గ్రామస్తులు హాజరయ్యారు.

## నరసింహులు కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

ప్రజాపక్షం/పాపన్నపేట : కష్టాల్లో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ అండగా నిలవడంలో సీనియర్ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ ముందుంటున్నారు. నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన పైతర నరసింహులు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపిన శ్రీనివాస్ గౌడ్, వారి కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.

## పోషణ మాసం వారోత్సవాలు



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం నిర్వహించరు. పోషణ మాసం సందర్భంగా తల్లులందరూ రకరకాల పోషకాలతో కూడిన వంటలు తయారు చేసుకొని తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ పిల్లలు నుండి పెద్దల వరకు ఆకుకూరలు, పండ్లు మంచి పోషకాహారము చిరుధాన్యాలను తీసుకోవాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలపడం జరిగిందన్నారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంజిరెడ్డి, టీచర్లు రామలక్ష్మి , సరిత, పిల్లల తల్లి దండ్రులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డూ కైవసం



ప్రజాపక్షం / నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలో పెద్ద పైడి రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి 11 రోజులపాటు ధూపదీప నైవేద్యాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం శనివారం గణనాథుని నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పెద్ద పైడి బాలమణి రామకృష్ణారెడ్డి తమ్ముడు జూకంటి బాగారెడ్డి రూ.26,900కు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకులు బాగారెడ్డిని శాలువాతో సన్మానించి లడ్డూను అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, పరివార్ సభ్యులు, యువత పాల్గొన్నారు.

## పెండింగ్ ఫైళ్ల పరిష్కారంపై దృష్టి



ప్రజాపక్షం/ కొండాపూర్ : కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్ శనివారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో చర్చించారు. పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయ పనితీరులో జాప్యం లేకుండా ప్రతి ఫైలును నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఐ జీపీఓలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువు వసతులపై శ్రద్ధ వహించాలి



ప్రజాపక్షం/ కొండాపూర్ : కొండాపూర్ మండలం గిర్మాపూర్ లోని టీజీ రెసిడెన్షియల్ (గురుకుల ) పాఠశాల /కళాశాలను శనివారం కొండాపూర్ తహసీల్దార్ అశోక్ ఎంపిడిఓ సౌమ్యశ్రీతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య,భోజనం వసతులు పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వారి చదువు మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబదికి సూచించారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బిసిలంతా ఏకం కావాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బిసిలు తమ వాటా సాధన కోసం రాజకీయాలకతీతంగా ఏకం కావాలని బిసి హక్కుల సాధన సమితి మండల ప్రధాన కార్యదర్శి అన్నారు. శనివారం మండలంలోని తీర్మాలాయపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ 131వ జయంతిని గౌరవ అధ్యక్షుడు గజవెల్లి ప్రసాద్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా కుమారస్వామి మాట్లాడుతూ వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయాలైన ఆత్మగౌరవం, సంపదలో వాటా అధికారం, సాధన కోసం బిసి హక్కుల సాధన సమితి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలో నిజాంతో కుమ్మక్కైన భూస్వాములు, దేశ్‌ముక్‌ల ఆగడాలకు అణిచివేతకు బానిసత్వానికి వ్యతిరేకంగా ఎదురు తిరిగిన నిప్పు కణిక ఐలమ్మ అన్నారు.



పాలకుర్తి విస్నూరీ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి మల్లంపల్లి మక్తేదార్ శేషగిరిరావులు ఐలమ్మ కౌలువుకు తీసుకున్న భూమిని పంటతో సహా వదిలేసి, తన భూముల్లోకి వచ్చి పనులు చేయాలని చేసిన ఆదేశాలను ధిక్కరించిన ధీరవనిత ఐలమ్మను లొంగదీసుకోవడానికి భర్తను ఇద్దరు కొడుకులను చంపినా, కూతురు సోమనర్సమ్మను ఎత్తుకెళ్ళి మానభంగం చేసి చంపేసినా చలించకుండా, కమ్యూనిస్తు జెండా చేతబట్టి ఆరుట్ల రామచంద్రారడ్డి, భీం రెడ్డి నర్సింహారెడ్డిల అండతో తన పంటను కోసి ఇంటికి చేర్చుకొని దేశ్‌ముక్ రామచంద్రారెడ్డికి సవాల్ చేయడమే కాకుండా, రామచంద్రారెడ్డి ఇల్లు కూల్చి మొక్కజొన్న చేను వేసి ధైర్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ పోరాటంతో భూస్వాములు పల్లెలో వదలి పారిపోగా తెలంగాణ భూస్వాముల వెట్టి చాకిరి నుండి విముక్తి కావడంతో పాటు, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని ఆ పోరాటంలో నాలుగు వేల మంది అమరులైనారని అన్నారు. ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాట స్ఫూర్తిని నేడు బిసిలు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ముద్రబోయిన ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు మేరుగు రంజిత్, మేరుగు రమేష్ , అన్నెపు సోమయ్య, గడ్డం నర్సింహారాములు, గోదారి రాములు, ఆవునూరి ఎల్లయ్య, ముద్రబోయిన సాంబరాజు, బండి రాములు, సంతోష్‌గౌడ్, వశపాక బాబు, దూకుడు సోమేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి పువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి రజక సంఘం నాయకుడు మామిడాల ప్రభాకర్ అధ్యక్షతన జరుగగా, ఈ కార్యకమానికి ముఖ్య అథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, విశిష్ట అతిథులుగా మాజీ ఎమ్మెల్యే నాగపురి లింగం గౌడ్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచారి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ రాజు, కిరణ్ కుమార్ గౌడ్, దుర్గా ప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, బాలరాజు, విద్యానాథ్, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట మండల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ మసూద్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ స్థానంలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అదనంగా 200 ఇందిరమ్మ ఇళ్లు కెటాయించాలని , ఇతర సమస్యల పరిష్కారానికి ఆయనను విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, జిల్లా కార్యదర్శి దత్రపు నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో నేత్ర వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం శరత్ కంటి వైద్యశాల సహకారంతో ప్రత్యేక నేత్ర వైద్య నిపుణుల బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు కంటి సంరక్షణ, పలు నేత్ర సమస్యల నివారణోపాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ముజీజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో పుస్తకానికి, కంటికి సుమారుగా 25 నుండి 30 సెంటీమీటర్ల దూరం ఉండేలా లేదా మోచేతి పొడవు దూరంలో పుస్తకం ఉంచుకుని చదవాలని సూచించారు. నేటి డిజిటల్ కాలంలో విద్యార్థులు చరవాణుల(మొబైల్ ఫోన్లు) వాడకాన్ని తగ్గించాలని



హితవు పలికారు. లేనియెడల కంటిపై అదనపు ఒత్తిడి పడి, కంటి నొప్పులు, దృష్టి లోపాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు ప్రతి ఆరు నెలలకొకసారి విధిగా నేత్ర పరీక్షలు చేయించుకోవడం ఆరోగ్యకరమని తెలిపారు. ఈ నేత్ర వైద్య సేవా కార్యక్రమంలో శరత్ కంటి వైద్యశాల వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయస్థాయి ఆట్యాపాట్యా సబ్‌జూనియర్స్ పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** అక్టోబర్ ఒకటవ తేదీ నుండి జరిగే ఆటియా పాటియా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఆట్యాపాట్యా సబ్ జూనియర్స్ జాతీయస్థాయి పోటీలకు రాజోలు హై స్కూల్ లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి నాయుడి వంశీ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విదామోదర్ తెలిపారు. హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని వారు తెలపారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి వంశీని ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పీఈటి పిల్లి కాశీనాథ్ మాట్లాడుతూ గత నెలలో సిద్దిపేట జిల్లా కొండపాక లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని. వంశీని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ ఎడెల్లి ఈశ్వరి, ఉపాధ్యాయ బృందం బి మోహన్,కే.బి కు చౌహన్, వి. రాజేశ్వరి, ఎన్.వసంత, ప్రభాకర్, శ్రీదేవి,ప్రకాష్, ఆటియా పాటియా మహబూబాబాద్ జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ ఎండి ఇమామ్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## తిరుగుబాటు తత్వానికి ప్రతిఘటన, స్ఫూర్తి ఐలమ్మ



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** బహుజనుల కోసం బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆ మహానీయురాలి స్ఫూర్తితోనే నేటి తరానికి ఆదర్శం ఐలమ్మ అని నీలం మధు అన్నారు. పెత్తందారుల చేతిలో అణచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాని నేర్పించి ప్రతిఘటించి పోరాటానికి స్ఫూర్తి గా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మదు ముదిరాజ్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు ఆర్పించారు. ఈసందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమర త్వమేనని ఆ మహానీయులు ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమై పోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకరికి వ్యతిరేకంగా దొరలు, జమీందారులు చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అడిషనల్ కలెక్టర్ అనిల్‌కుమార్ ప్రకటించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ కార్యాలయంలో శనివారం అడిషనల్ కలెక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాలకవర్గ సభ్యులందరిచే ప్రమాణ స్వీకారం చేయించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్‌గా ఎం.వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా డాక్టర్ నెహ్రునాయక్, కోశాధికారిగా గొర్రె వెంకన్నగౌడ్, రాష్ట్ర కమిటీకి రావుల రవిచందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీలో తొర్రూరు డివిజన్ నుంచి పాలకవర్గ సభ్యులుగా తమ్మెర విశ్వేశ్వర్



రావు, రేగూరి వెంకన్నలను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శణీయం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** వీరనారి చాలి ఐలమ్మ ధైర్యసాహసాలు ,అణగారినన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. చాకలి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వీరనారి చాకలి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శాసనసభ్యులు చింతాప్రభాకర్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సామాజిక అన్యాయాలను ఎదురించి అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ఆమె ప్రదర్శించిన ధైర్యం ఆత్మవిశ్వాసం పోరాట పటిమ ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. వెనుకబడిన తరగతుల విద్య ,ఉపాధి ఆర్థికాభివృద్ధి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యువత ఉన్నత లక్ష్యాలను సాదించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్ నివాళి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పక్కన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతాప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ సూర్తి చిరస్మరణీయమని అన్నారు. పేదలు ,అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి జగదీష్, నాయకులు రామప్ప, నగేష్, ప్రజాప్రతినిదులు ,అదికారులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ కు నివాళులర్పించారు.

## ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం, తొర్రూరు :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం, విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు, ధైర్యసాహసాలు స్ఫూర్తి దాయకమన్నారు. అణచివేతకు గురవుతున్న సబ్బండ కులాల ఆత్మగౌరవానికి ప్రతీక ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, పదవ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేశ్, మార్కెట్ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మంగళపల్లి యాకయ్య, సీనియర్ నాయకులు గుండాల నర్సయ్య, చిత్తలూరి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు బసనబోయిన మహేశ్‌యాదవ్, నాయకులు ఎడ్ల వెంకట్‌రెడ్డి, యనమాల శ్రీనివాస్, జంజిరాల మనోహర్, కర్ర అశోక్‌రెడ్డి, నల్లపు రాజు, ఎనగందుల శ్రీనివాస్, మంగళపల్లి స్వామి, పైండ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు









**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో శనివారం గ్రామ రజక కులస్తులు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అక్టోబర్ 5న మెదక్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జిల్లా రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు బూరుగుపల్లి రాజు, మామిడాల లింగం, బాలయ్య, రాజయ్య, దుబ్బ రాజయ్య, బూరుగుపల్లి శివకుమార్,నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేట :** రామాయంపేట మున్సిపాలిటి పరిదిలో శనివారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బీసీ సంఘం, రజక సంఘం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పుట్టి సందీప్, దేవుని రంజిత్, కాంగ్రేస్ పార్టీ నాయకులు దాకి స్వామి, పోచమ్మల గణేష్, చింతల స్వామి, విప్లవ్, చింతల యాదగిరి, బీసీ సంఘం జిల్లా గౌరవ అద్యక్షులు మెట్టు గంగారాం, నాయకులు చింతల శేఖర్, మాసాయిపేట మల్లేశం, పోచమ్మల అశ్విని, పులిమామిడి సిద్దరాములు, బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**పెద్ద శంకరంపేట :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు, అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తి దాయకమని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రహం రాజన్ గౌడ్ కొనియాడారు. పట్టణ కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**గజ్వేల్ :** భూమి కోసం, భుక్తి కోసం ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి ఆయన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.

**జగదేవ్‌పూర్:** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సిద్దిపేట ఆధ్వర్యంలో విత్తనోత్పత్తిపై శనివారం జగదేవ్‌పూర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సిద్దిపేట శాస్త్రవేత్త డా. ఫౌండేషన్ విత్తనాలను ఉపయోగించడం ద్వారా 10నుండి 15 శాతం వరకు దిగుబడి పెరిగె అవకాశముందన్నారు. ప్రతి సహకార సంఘం పరిధిలో ఐదు ఎకరాలలో సాగు చేసేందుకు ఐదుగురు రైతులను కేఎన్ఎం 1638(సన్నరకం) బ్రీడర్ సీడ్‌ను అందజేసినట్లు తెలిపారు.

**సిద్దిపేట :** సమాజం కోసం, పేదల హక్కుల కోసం భూస్వాములకు ఎదురొడ్డి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతు. చాకలి ఐలమ్మ ఆ రోజుల్లో గడీలకు, భూస్వాములకు వ్యతిరేకంగా, పేదల పక్షాన నిలబడి పోరాడిన వీరవనితన్నారు. రైతులు పండించిన పంటను గడీలకు తరలిస్తుంటే ఎదురొడ్డి, కడుపునిండా తిండి ఉండాలని, దున్నేవాడికే భూమి దక్కాలని ప్రాణాలు అర్పించారు.తుపాకి గుళ్లకు, ఫిరంగులకు భయపడకుండా కొడవలి చేతబట్టి, కొంగు నడుముకు బిగించి పోరాడిన ఆమె ధైర్యం మనందరికీ స్ఫూర్తిదాయకం. వ్యవసాయానికి కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 7నుండి8 గంటల కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. సిద్దిపేట నుంచి చిన్నకోడూరు దాకా సిద్దిపేట టౌన్‌లో ఉన్నంత గొప్పగా ఫోర్ లేన్ రోడ్డు ఉండాలని రూ. 30 కోట్లు మంజూరు చేసి 90 శాతం పనులు పూర్తి చేశాం.మిగిలిన కొద్దిపాటి పనిని కూడా ఈ మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేదు. కనీసం రోడ్డుపై ఉన్న గుంతల్లో డాంబర్ కాదు కదా.. మేము పదేపదే మొత్తుకున్నాక చివరకు ఇప్పుడు మోటార్లు ఆన్ చేశారన్నారు. 30 ఏళ్లుగా ఎప్పుడూ నిండని చిన్నకోడూరు పెద్ద చెరువు, కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిన తర్వాత ఆరు నెలల పాటు మత్తడి దూకిందన్నారు. కాళేశ్వరం రాకముందు ఎండాకాలం వస్తే ఆంధ్రా నుంచి గడ్డి తెచ్చుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు కాళేశ్వరం పుణ్యమా అని చిన్నకోడూరులో ఎటు చూసినా పచ్చని గడ్డి, రెండు పంటలు పుష్కలంగా పండుతున్నాయని, బోర్లలో అలుగు పారుతోందని, ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వ పుణ్యమే అన్నారు. మన ఊరు మన బడి కింద చిన్నకోడూరు ప్రైమరీ, హైస్కూల్ భవనాలను అద్భుతంగా తీర్చిదిద్దాం. జూనియర్ కాలేజీకి కొత్త భవనం కట్టించాం. సిసి రోడ్లు పూర్తి చేశాం. నియోజకవర్గానికి ఒక్కటే వచ్చే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను కూడా చిన్నకోడూరు మండల కేంద్రంలోనే ఏర్పాటు చేశాం. రజక సంఘం భవన నిర్మాణానికి మా ప్రభుత్వంలోనే నిధులు ఇచ్చినా, స్థల సేకరణ ఆలస్యం కావడం వల్ల పనులు ఆలస్యమయ్యాయి. ఇప్పుడు ఆ భవనాన్ని త్వరగా పూర్తి చేయడానికి సర్పంచ్ గారితో మాట్లాడి

**జగదేవ్‌పూర్:** వీరవనిత, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జీ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు.

**మెదక్ :** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మ త్యాగాలను స్మరించుకుని, పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు, జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి గడ్డం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం కాశీనాథ్, సీనియర్ నాయకులు నాయిని ప్రసాద్, విజయ్ కుమార్, చెండ వీణ, ఎంఎల్ఎన్ రెడ్డి, పబ్బ లక్ష్మ ణ్, సంగీత, వివ, భాను, బిక్షపతి తదితరులు పాల్గోన్నారు.

**పాలకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మర్కెట్ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శ్రీనివాస్, కుమారస్వామి, యాకూబ్ కుమార్, స్వామి, పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...**

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను సర్పంచ్ విజయ నాగన్న, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, నాయకులు నవీన్, అశోక్‌రెడ్డి, నాగిరెడ్డి, యాకన్న, గుమ్మడి రాజుల సాంబయ్య, సోమన్న, నారాయణ, యాదగిరి, సంపత్, వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఆ సంఘం మండల అధ్యక్షుడు సోమచందర్, నాయకులు యాదగిరి స్వామి, రాంచందర్, నరేష్, ఎల్లయ్య, చిరంజీవి, కిరణ్, తదితరుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, యాకన్న, మధు, సుధాకర్, పాల్గొన్నారు.

**చిట్యాల :** అణిచివేతకు భయపడకుండా హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భూస్వామ్య దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి పేదలు, కూలీలు, మహిళల హక్కుల కోసం ఐలమ్మ పోరాడారని పేర్కొన్నారు. నేటి సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. యువత విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక హక్కుల కోసం ఆమె స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక వివక్ష, దోపిడి, అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

**మహాదేవపూర్:**భూమి భుక్తికోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు.శనివారం మండలకేంద్రంలోని అమరవీరుల స్మారక స్తూపం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథి పాలొన్నారు.నిజాం నిరంకుశ పాలనలో దొరల దురాగతాలనకు వ్యతిరేకంగా పోరాడారని ఆమె చూపిన ధైర్య సాహసాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు.

**నడికూడ :** భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోర్గాడి ప్రపంచాన్గికి తెలంగాణ తెగువను చూపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో రజక సంఘం కమిటీ హాల్ నందు ఆ వీరనారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి, కన్వీనర్ దురిశెట్టి చంద్రమౌళి.,స్థానిక సర్పంచ్ కుడ్ల మల్హాల్ రావు,రజక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు దురిశెట్టి రాజయ్య,ఉపాధ్యక్షులు గొల్లపెల్లి మహేందర్,కోశాధికారి పోషనపెల్లి వెంకటేష్,సాయిలు, సారయ్య రజక సంగం నాయకులు రాయారకుల లక్ష్మి ,దురిశెట్టి ర వి,పో షనపెల్లి చంద్రమౌళి, సంపత్, శ్రీనివాస్,గొల్లపెల్లి సం పత్, సంతోష్,ఉప్పుల కుమార్, శ్రీకాంత్,గౌడ సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షులు నారగాని కుమారస్వామి,పంచాయతీ కార్యదర్శి భిక్షపతి,వార్డు సభ్యులు గోనెల రమేష్, దుప్పటి సదాన ం దం ఉన్నారు.

**నెక్కొండ :** తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన వీరనారి చాకలి ఐలమ్మ సేవలను నాయకులు స్మరించుకున్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాట నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, రిటైర్డ్ ఏఈ చల్లా రఘోత్తం రెడ్డి, రామారావు, భద్రయ్య, వీరస్వామి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** మండలంలోని నైన్‌పాకకు చెందిన దొంతుల సనత్ జాతీయ స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. మహారాష్ట్రలో ఈ నెల 27 నుండి 30 వరకు జరిగే పోటీల్లో రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ముఖ్యంగా బ్యాటింగ్‌లో రాణించి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. మారుమూల గ్రామం నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టుకు ఎంపిక కావడం పాఠశాలకు, నైన్‌పాక గ్రామానికి గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్ అన్నారు. జాతీయ స్థాయికి సనత్‌తో పాటు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ బండి ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత, పల్లవి, ప్రవీణ్ కుమార్, రఘు, నాగరాజు, శ్రీనివాస్, కోటేశ్వరరావు, రఘునాథ్, ఓదెలు, సిఆర్‌పి తిరుపతి, గ్రామస్తులు పాల్గొని సనత్‌ను అభినందించారు.

**నర్సంపేట:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరవనతి చాకలి ఐలమ్మ అని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ...**

చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి బిజెపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట రూరల్:** వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు బిసిలంతా ఏకం కావాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఎల్లందుల సాంబయ్య అన్నారు. ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా నర్సంపేట నెహ్రూనగర్‌లో బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంబయ్య పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.







